జి.వి.రెడ్డి అండ్ కో (రిజి)
గోపాలపురం, తూ.గో.జిల్లా
బాల్లి వగైరా దీర్ఘచర్మవ్యాధులకు ★ ప్రత్యేక చికిత్స ★
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును
కేటలాగు - సలహాలకు నేడే వ్రాయండి

Regd. No M 5745

సంపుటం 49 సంచిక 346

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

ఆదివారం 24-3-1963 ★ THE ANDHRA PATRIKA (SUNDAY EDITION) MADRAS 8 పుటలు 13 నయాపైసలు

శ్రేష్ఠమైన వజ్రములు
నాణ్యమైన నగలు
బసలాల్ & కంపెనీ
1910
NECKLACE
రతన్ బజారు, మద్రాసు-3

కృష్ణాగోదావరులపై నిర్మిస్తున్న అన్ని ప్రాజెక్టులకు కేంద్రం అనుమతి

గుల్జారీలాల్ నందా నివేదికపై ప్రభుత్వ నిర్ణయాలు: లోక్‌సభలో హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ప్రకటన

ప్రవాహాలు, గోదావరి మళ్లింపు లోయపథకాలపరిశీలనకు 'వ్యవస్థ'

కృష్ణానీటిలో ఆంధ్రకు 800, మైసూరుకు 600, మహారాష్ట్రకు 400 టి. ఎం. సి. ల కేటాయింపు

న్యూఢిల్లీ, మార్చి 23

గోదావరి, కృష్ణానదులలో నీటిప్రవాహాన్నిగురించి పూర్తివివరాలు ఇంకా సేకరించ బడవలసివున్నదని ఆలోగా ఆ నదులమీద ఇప్పుడు నిర్మాణంలో, నిర్మించాలని ఆలోచనలోవున్న ప్రాజెక్టులను నిర్మించుకోవచ్చునని గుల్జారీలాల్ నందా నివేదికపై కేంద్రప్రభుత్వం నిర్ణయాలను ప్రకటిస్తూ కేంద్ర జలవిద్యుత్‌శాఖలమంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నేడు లోక్‌సభలో తెలియజేశారు

ఈ వ్యవహారంతో సంబంధంవున్న రాష్ట్రాల యోగక్షేమాలను సంరక్షించడంకోసం ఈ ఏర్పాట్లు జరుగుతున్నట్లు కూడా ఆయన పేర్కొన్నారు ప్రభుత్వం నిర్ణయాలను ప్రకటిస్తూ దానితోపాటు గుల్జారీలాల్ నివేదికనుకూడా ఆయన సభవారిముందు ఉంచారు

శ్రీ ఇబ్రహీం ఇంకా ఇట్లా చెప్పారు ఈ రెండునదులలోను నీరు ఎంతగా ప్రవహిస్తున్నదో పూర్తిగా తెలుసుకోకుండా, అవి మళ్లగల్గిన వివరాలపైన, మదింపులపైన ఆధారపడి, రాష్ట్రాలవారిగా ఆ నదులలోని జలాలను వినియోగించడం అవాస్తవికంగా వుంటుందని అందువల్ల గుల్జారీలాల్ నందా నివేదికను జాగ్రత్తగా పరిశీలించినమీదట్టు ఇందులో పేర్కొనిన రాష్ట్రాలతో సంప్రతించినమీదట, ఈ జలాలప్రవాహాన్ని గూర్చిన వివరాలను రెక్కలను కొన్ని సంవత్సరాల ప్రాతిపదికను పోగుచేయడానికి ఆ లెక్కలుపట్టి నిరంతరం జలప్రవాహ విషయాలను పరిశీలిస్తూ వుండటానికి ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడానికి నిశ్చయించాము

1956 నదిబోర్డుల చట్టం క్రింద ఒక కేంద్ర అధికారవ్యవస్థ—నదిబోర్డులకువలె—ఏర్పాటు చేయబడుతుందని ఆ అధికారవర్గం ఆయా రాష్ట్రాలతో సంప్రతిస్తూ ఈ క్రింది కార్యాలను నిర్వహిస్తుందనిగూడా ఆయన తెలియజేశారు

(1) కీలకప్రాంతాలలో ఎంత ఎంత నీరు విడుదల అవుతున్నది. గుల్జారీలాల్ నందా ఏపీ ద్వులప్రకారం పరిశీలనచేయడం

(2) గోదావరి మళ్లింపు పథకాన్నిగూర్చి పరిశీలించడం

(3) కృష్ణాగోదావరి లోయకు సంబంధించి జలవిద్యుత్పథకాలను తయారుచేయడం

గోదావరినుంచి కృష్ణాలోయకు సంబంధించి మళ్లింపుచ్చే ప్రాజెక్టు రిపోర్టు ఒకటి తయారుచేయబడుతుంది. ఈ విషయమై కేంద్ర జలవిద్యుత్ సంఘంవారు అప్పుడే పని ప్రారంభించివారు అని గూడా ఆయన చెప్పారు

ఇప్పుడు కేంద్రం నిర్ణయాల ప్రకారం ఏర్పాటుచేయబడుతున్న కృష్ణాగోదావరి అధికారవ్యవస్థ తయారుచేసే జలవిద్యుత్ పథకాలు ప్రస్తుతం నిర్మాణంలోవున్న ప్రాజెక్టులను ఆ సన్నాహదశల్లో నిర్మించదలచుకున్న ప్రాజెక్టులను కలుపుకొని, రాష్ట్రావధకాలుగా ఏర్పాటు చేయబడవలసివుంటుందని తెలియజేశారు

పైన పేర్కొన్న ప్రధాన మార్గాలను దృష్టిలో పెట్టుకొని వివిధ రాష్ట్రాలలోను ప్రాజెక్టులకు అనుమతివ్వడం జరుగుతుంది అయితే, ఇందులోగూడా మరూలు జరిగేసమయం పొందేలా పరిశీలనం ప్రణాళికాసంఘం కేంద్ర జలవిద్యుత్ సంఘాలచేత ఈదర్యాప్తులు జరిగిన అనంతరమే కేంద్రం ఈ అనుమతిని ఇస్తుంది

వీటివల్లయి విషయంలో 75 శాతం ఏరు నిలకడగా లభిస్తుందనే పద్ధతి యోగ్యమైందిగా భావించబడింది మధ్యప్రాజెక్టులు ప్రయోజనాలకు ఈ పద్ధతిని అనుసరిస్తున్నాము

నివేదిక వివరాలు

ఆంధ్ర శాసనసభలో వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 23 కృష్ణాగోదావరి నదీ జలాల విషయమై కేంద్ర నీటిపారుదల మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ పార్లమెంటులో చేసిన ప్రకటన ప్రతి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అందలేదని ముఖ్యమంత్రి చెప్పారు

ముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు "నేను ఈ విషయమై ఢిల్లీలోవున్న మన నీటి పారుదల విద్యుత్‌శాఖల మంత్రి శ్రీ ఎస్ తో సంభాషించాను కేంద్రమంత్రి పార్లమెంటులో ప్రకటించేదాకా ఆ కృష్ణా నదీజలాల్లోఆంధ్ర పోర్షన్ 800 యం ఏ కాలా ఇవ్వాలని శ్రీ ఎస్ పి. వాతో చెప్పారు కాగా నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఎంతనీరువుంటే తానిని శ్రీశైలం ప్రాజెక్టుకు వినియోగించుకోవచ్చునని కేంద్రము అంగీకరించింది. సాగరంపాడువద్ద ప్రస్తుతము అనికట్టుకట్టి ఉత్తర్ప్రత్యుత్తరాలు నిర్మాణానికి కూడా నదుపాయాలు చేసుకోవడానికి కూడా కేంద్రము అంగీకరించింది శ్రీ ఎస్ అన్నారు నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవదశ విషయం కృష్ణాలోకి గోదావరినీళ్లు తెచ్చే విషయం పరిశీలించిన తరువాత ఆలోచించవచ్చునని కేంద్రము అభిప్రాయం.

కేంద్రమంత్రి ప్రకటనమీద కృష్ణానీటిలో మన్యకమగా 1800 టి యం సీల నీరు వున్నట్లు అంచనా వేసి ఇందులో ఆంధ్రకు 800 టి. యం సీలు, మైసూరుకు 600 టి. యం సీలు మహారాష్ట్రకు 400 టి యం సీలు కేటాయించినట్లు శ్రీ ఎస్ చెప్పినదానివిషయం తెలుస్తున్నది. మహారాష్ట్ర ప్రభుత్వము అరేబియా సముద్రంలోకి ఎక్కువనీరు మళ్లించరాదని కేంద్రము సలహాఇచ్చింది. ఇది ఇప్పటికి అందిన సమాచారము. కేంద్రమంత్రి ప్రకటన ప్రతి అధికారముగా మనకు అందినమ్మటగాని వివరాలు తెలియవు.'

శ్రీ విశ్వనాథం: మనకు కేటాయించిన ఇప్పుడువున్న దానిని కలుపుకొని కేటాయించారా?

ముఖ్యమంత్రి : వివరాలు తెలియవు కృష్ణానీటిలో 86% మన్యకమైన నీరు అని లెక్కకట్టి ఆ ప్రాతిపదికన 1800 టి యం. సీ లు వున్నట్లు అంచనా వేశారు దీనిని గూడు రాష్ట్రాలకు పంచారు

శ్రీ విశ్వేశ్వరరావు దీనిపై సభలో చర్చకు అవకాశము ఇవ్వాలి

శ్రీ వావిలాల : ఈ కేటాయింపు వివరాలను గుల్జారీ సంఘం నివేదికను సభ్యులకు అందజేయాలి

ముఖ్యమంత్రి అని అన్నఅందిన సమ్మటఇస్తాము

శ్రీ వావిలాల మద్రాస్‌కు నీటి సమస్య విషయమై ఏమి నిర్ణయించారు

ముఖ్యమంత్రి తెలియదు వివరాలు మారాలి

శ్రీ విశ్వనాథం ఈ సమస్యపై రెండు రోజులు సభలో చర్చకు అవకాశము ఇవ్వాలి

సభాపతి నివేదికలు ప్రకటనలు అందిన మ్మట చర్చకు నిర్ణయం చేసుకోవచ్చు

ముఖ్యమంత్రి ఈ ప్రకటన తృప్తికరముగా వుంటే మనము సభలో చర్చించవచ్చు అల్లా కానిపక్షములో ఈ విషయమై ఏమి చెయ్యాలో అనేది మనము ఆలోచించవచ్చు కృష్ణలో నీరు మనకు మరొక 100 టి యం సీలు ఎక్కువ ఇచ్చివున్నట్లయితే సంతోషముగా వుండేది

మద్రాస్‌నగర మంచినీటి అవసరాలను తీర్చే నిమిత్తము కృష్ణానది ప్రవహించే రాష్ట్రాలవారు నదీ ప్రవాహమునుండి 15 టి యం సీ ల నీరు ఇవ్వడానికి అంగీకరించివున్నట్లు కేంద్ర ఇరిగేషన్‌మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం సూచించారు

ఇటీవల ఇందుకు సంబంధించిన రాష్ట్రాలతో చర్చలు జరిపినప్పుడు మద్రాసు అవసరాలు వారి పనుఘోతి మూపించినందుకునంతో సమ్మగా వున్నదని ఆయన అన్నారు

శ్రీ తెన్నేటి వ్యాఖ్య

ముఖ్యమంత్రిచేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇలా అన్నారు మనకు అందించినదాకా సమాచారములట్టి సమము 10 నుండి 12 లక్షల యకరాల సాగుకోలోతుతూటు శ్రీశైలం ప్రాజెక్టు కింద ఆయకట్టు ఉత్పత్తి విద్యుత్ పుట్టుక కాట్టుకనున్నవి బ్యాండమైన పోరాడి. ప్రాజెక్టుకు కేరములో లభము పొందాలని ఆశంకాలు కల్పిస్తున్నారు. గోదావరి జలము కోసమునని కేంద్రము అంగీకరించింది. సాగరంపాడువద్ద ప్రస్తుతము అనికట్టుకట్టి ఉత్తర్ప్రత్యుత్తరాలు నిర్మాణానికి కూడా నదుపాయాలు చేసుకోవడానికి కూడా కేంద్రము అంగీకరించిందని శ్రీ ఎస్ అన్నారు వాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవదశ విషయం కృష్ణాలోకి గోదావరినీళ్లు తెచ్చే విషయం పరిశీలించిన తరువాత ఆలోచించవచ్చునని కేంద్రము అభిప్రాయం

తీసుకొని రావడము కష్టమైనందున నాగార్జునసాగర్ రెండవదశ వస్తుందో రాదో అనుమానాస్పదము

ముందున్న వి గడ్డురోజులు

పాక్ ప్రజలకు అయూబ్ ఉద్బోధ

రావల్పిండి, మార్చి 23: పాకిస్తాన్ ప్రజలు మరింత కష్టము, క్లిష్టమూ అయిన రోజులు గడపటం అనివార్యం కావచ్చునని అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ హెచ్చరించారు.

ఈరోజు పాకిస్తాన్ జాతీయదినం ఈ సందర్భంలో రాత్రి రేడియో పాకిస్తాన్ ద్వారా అధ్యక్షుడు ఒక సందేశం ఇచ్చారు. అనేక ఆయన ఇవాళ ఉదయం లాహోర్‌లో ఈ సందర్భంలో జరిగే ఉత్సవంలో పాల్గొనవలసింది కాని ఆయనకు గూడు పొట్టు రోజుల క్రితం ఇన్‌ఫ్లూయంజాన్నిచ్చి ఇంకా పీరసరంగా వున్నందువల్ల ఆ కార్యక్రమం రద్దుఅయింది

రేడియోద్వారా ప్రజలకు ఇచ్చిన సందేశంలో మార్షల్ అయూబ్‌ఖాన్ ఇంకా ఇట్లా అన్నారు మనమందరం ఐక్యమత్యంతో దృఢ సంకల్పంతో, కార్యతత్పరతతో వ్యవహరించకపోతే మనం వినకూడని గురికాగల ప్రమాదం వుంది ఐకమత్యంగా వుండాలనే దానిని ఉత్తమ ఉద్బోధగానో రాజకీయ నినాదంగానో ఎంచవద్దు మన మనుడగకే అత్యవసరమైనదిగా భావించాలని కోరుచున్నాను మాటల ఆటలతోనూ వాదాలతోనూ ఏ సమస్యలూ పరిష్కారంకావు విజాయితీతో కష్టించిచేసే కృషి వల్లనే ఏదైనా సాధింపగలము

సంస్కృతాన్నిగూర్చి నెహ్రూ ఉత్కర్షగ

ఢిల్లీ మార్చి 23 సంస్కృతం మనకు వున్న పెద్ద ఆస్తులో ఒకటి అని, దాని అభివృద్ధికి గట్టికృషి అవసరమని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఆ ఆత్మకథయొక్క సంస్కృతపాఠానికి పీఠికవ్రాస్తూ తిట్టాడారు

వాకు అట్టే సంస్కృతంరాదు కాని ఆ భాషఅంటే వాకు అపరిమితమైన ప్రేమ భారతచరిత్రలో మహోత్కృష్టభావ ప్రవాహానికి ఈ భాష ఎంతో తోడ్పడింది అన్నారు

ఈజిప్టు సిరియా ఇరాక్‌ల సభ్యతకై కైరోలో చర్చలు జరుపుతున్న అరబ్‌రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ సిరియా ప్రధాని సాలాఎల్‌బికార్‌లు పక్కన వున్నవారు సిరియన్‌పార్టీ స్థాపకుడు మిచెల్ అఫ్లక్ ఈజిప్షన్ సైనిక శాఖాధిపతి మార్షల్ అబ్దుల్‌హకీంలు —యు పి ఐ

కొలంబో ప్రతిపాదనలకు ఒప్పుకునేదిలేదని చైనా స్పష్టీకరణ

ముందు మంతనాలు అవసరమట; సింహళ ప్రధానికి చైనా ప్రధాని చౌ ఎన్‌లై కొత్త లేఖ

న్యూఢిల్లీ మార్చి 23 :

సరిహద్దు వివాదం విషయంలో భారతదేశం తమతో ముందు మంతనాలు జరపడానికి అంగీకరించక ముందు, కొలంబో ప్రతిపాదనలను చైనా పూర్తిగా ఆమోదించడం అన్న సమస్యేలేదని చైనాప్రధాని శ్రీ చౌఎన్‌లై సింహళ ప్రధాని శ్రీమతి బండారనాయకేకు అధికారికంగా ఒక ఉత్తరం వ్రాసినట్లు తెలియవస్తున్నది

ఈ ఉత్తర్వాన్ని శ్రీ చౌ ఈ మధ్య వ్రాశారని ఇందులో కొలంబో రాజ్యాలమధ్య పరిత్య వ్యవహారంపై గూడా కొన్ని అభిప్రాయాలను ఆయన వ్యక్తంచేశారని తెలుస్తున్నది.

కొలంబో రాజ్యాలవారు తగాదాలో పరిష్కర్తులుకారు గనుక వారి ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదించవలసిన అవసరం చైనా వారికు లేదని, అట్లా ఆమోదించాలనడం అసంగతం అని గూడా ఆయన శ్రీమతి సిరిమావోకు తెలియజేశారట

ఇప్పుడు చైనాప్రధాని ఈ ఉత్తర్వాన్ని వ్రాసి చైనాభారత దేశాలమధ్యసరిహద్దు వివాదంపై మంతనాలు ప్రారంభం కావటానికి వీలులేని పరిస్థితి కల్పించడమే కాకుండా చైనా తన వైఖరిని మార్చుకునేట్టు చేయడం విషయంలో కొలంబో రాజ్యాలు చేయదలచుకున్న ఇతర ప్రయత్నాలకు గూడా కనాటబంధనం దేశానికి ఇక్కడి విషయజ్ఞులు భావిస్తున్నారు

సరిహద్దు వివాదంపై చైనా ఈ వైఖరి మారంగా టిబెట్టులో చైనా సేనల సమీకరణాన్నిగూర్చి శ్రీ నెహ్రూ చేస్తున్న హెచ్చరికలు విశేష ప్రాముఖ్యం లభిస్తున్నది

గా మన స్వాతంత్ర్యము కోసము అన్నిత్యాగాలు చేయుటలేదు యుద్ధమామలధోరణి కూడా మారుతోంది. పూర్వము పలికాక ఇప్పుడు చిల్లరమల్లర తగాదాలతుక్కువగా వుంటున్నాయి.

దేశము అత్యవసర పరిస్థితిలోవుంది ఈ పరిస్థితిలో నిమిచేయాలో ప్రతి ఒక్కరు అలోచించకోవాలి దేశరక్షణ విషయంలో భేదాభిప్రాయం ఎవరికీలేదు చైనాను ఎమ్మటాలోకి వీలులేదు అందు ఆన మనము జాగ్రత్తగా తయారుగావుండాలి తయారుగా వుండటానికి ధనము కావాలి అందువలన పన్నులు వేయవలసివచ్చింది. పన్నులవలన అన్ని వర్గాలవారికి బాధకలగడము సహజము పన్నువిధింపును ఎరూ ఎప్పుడూ ఏదేశములో హర్షించడము జరుగలేదు వ్యయంకృపణేలేకుండా విదేశపోయాకోరడము సబబుగాదు వచ్చినంతవరకు విదేశీ సహాయం పొంది వ్యయంకృపణేకూడా అవసరము చైనా దురాక్రమణకు మేం అంతకు పాలుపడలేదు సమాదుకరము అందువలన అంతా కలిసి మెలిసి పనిచేసి కష్టార్జితమైన స్వాతంత్ర్యము కాపాడుకోవలసివుంది' అన్నారు.

నానాటికీ వృద్ధిపొందే
సెక్యూరిటీలలో
మదుపు పెట్టండి
అచేతనమైన
లోహంకోసం ధనాన్ని
వ్యయం చేయకండి

చైనా సేనల కేంద్రీకరణ నిజమే

ఇష్టంవచ్చినప్పుడు భారత్‌పై పడేదురాలోచన: నెహ్రూవివరణ

న్యూఢిల్లీ, మార్చి 23 :

టిబెట్‌లో చైనా తన సైన్యాలను కేంద్రీకరిస్తుందన్న వార్తలను ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో ధృవపరచారు ఏ అవాంతరం వచ్చినా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా వుండాలని చెప్పాడు

శ్రీ యశ్‌పాల్‌సింగ్ మరో 11 మంది సభ్యులు ప్రతిపాదించిన కాల్ ఎటెన్షన్ నోటీసు కు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ కాంతిమార్గాలు పట్టించే చైనా కొలంబో రాజ్యాలు నిక్షేపంగా రూపొందించిన ప్రతిపాదనలను బేషరతుగా ఆమోదించగలందన్న అశాభావం వెలిబుచ్చారు భారత-చైనా సరిహద్దు తగాదాను శాంతియుతంగా పరిష్కరించుకోవడంలో ఇది మొదటివర్గ కాగలదని మాదిరిచారు ఇంకా ఇలా అన్నారు:

"చైనా వాయుకుట్ల తటస్థ కెదరింపు ప్రసంగాలు కొన్నిచేశారు అంటే అర్థం, మళ్లీ తగుసమయం చూసుకుని భారతదేశంపై దురాక్రమణ జరపాలని వుద్దేశిస్తున్నట్లేనని అనుకోవలసివస్తుంది"

'టిబెట్‌కు అదనపు సేనలరప్పించినట్లు, మన పరిహద్దులవెంట బహుదార్లు నిర్మిస్తున్నట్లు, సరిహద్దులోని టిబెటన్ గ్రామాలను చైనా సైన్యంతో నింపుతున్నట్లు వార్తలందాయి. వారి దృష్టిలో అధీనప్రదేశాలే అనే నోటుమంచి 20 కి మీ వెనక్కితగ్గినా దానికి అనుకూల వారి కేంద్రీకరణ సాగుతూనే వున్నది'

"మార్చి 1 న తేదీన చైనా రక్షణశాఖ ఒక ప్రకటనచేస్తూ భారత-చైనా సరిహద్దు పొడవునా చైనా సైన్యాల ఉపసంహరణ పూర్తయినట్లు తెలిపింది 3 వ తేదీన ప్రధాని శ్రీ చౌ వద్దనుంచి నాకొక లేఖ వచ్చింది ముఖాముఖి సంప్రతింపులు జరగడానికి చైనా చెయ్యవలసి దంతా చేసేందని, కనుక అధికారుల వర్చలకు ఇక ఆలస్యం వుండవలసిన పనిలేదని అందులో పేర్కొన్నారు దానికి మేము 5 న సమాధానం పంపాను శాంతియుత పరిష్కారానికి వీలుగా కొలంబో ప్రతిపాదనలను బేషరతుగా ఆమోదించి తమ నిజాయితీని చాటవలసిందిగా అందులో కోరాను ఆ తరువాత కొన్ని పరిణామాలు సంభవించాయి ఒకటి చైనా-పాకిస్తాన్ సంధి"

గత 15 రోజులలో చైనానుంచి చాలా లేఖలు అందాయి సైకిళ్లు తిప్పవాలు పరికిపా వారు ఆ లేఖలలో మాత్రం ఘాటయిన రెచ్చగొట్టే పదజాలం వాడారు వాటిలో ఒకటిరెండు మరీ మొరటుగా వున్నాయి వాటికి సమాధానం పంపాం

చైనా రక్షణశాఖ మార్చి 1 న చేసిన ప్రకటనలో చైనా సరిహద్దు రక్షకులు 1950 నవంబరు 7 అధీన శ్రేణినుంచి వెనుకకు తగ్గి వారు ఆత్మరక్షణ పాక్కును కదలకుండా లేదని తెలిపింది

అక్టోబరు-నవంబరు కొలంబో లోనే జరిగినదానివిషయం ఈ ఆత్మరక్షణ విషయం పరిశీలించగా, స్వీపిన్ (బ్రాడ్‌కాస్టింగు సంస్థలో జరిపినగోష్ఠిలో మార్షల్ చెన్-ఇ వెల్లడించిన అంశాలు, ఇవి అక్టోబరు తేలింది. భారతప్రభుత్వ ప్రస్తుతచైనాకు సమంగా వారిపైన్యాలు తరుచు రెచ్చగొట్టే తర్యలకు దిగుతాయని ఆ గోష్ఠిలో అన్నారు. అనగా, మళ్లీ చైనాయే ఇంకో విధత దురాక్రమణ సాగించాలని ఉద్దేశిస్తున్నట్లు స్పష్టమవుతున్నది"

కనుక మనం ఏ అవాంతర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగావాలి"

భారతదేశపు ప్రస్తుత ప్రభుత్వంమీదనే గాని ఏపీ ప్రజలపై చైనాకేమి తత్వర్యం వేదని, ఆ ప్రాంతంనుంచి వెళ్ళిపోయేటప్పుడు చైనా పై నికులు అనటానికీ, టిబెట్టులో ప్రస్తుత సైనిక సమీకరణ సంబంధం వుందనటానికి శ్రీ పి ఎస్ బరువా అడిగారు

శ్రీ నెహ్రూ : ఏమి సంబంధం వుందో నేను ఇచ్చితంగా చెప్పలేను కాని ఒకదానికొకటి కలిపి మాట్లాడటం మామూలు గౌరవ సభ్యుడు విన్న కథలు మా దాకానూ వచ్చాయి.

శ్రీ ఎస్ ఎన్ ద్వివేది: తక్షణ ఇటీవలి పరిణామాల దృష్ట్యా ఆ సమీపంలోని భారతీయ ప్రాంతాలలో గూఢచారిత్వం, విద్రోహచర్యలూ అరికట్టేందుకూ ఇతర దేశాలపై భక్తిగల వారిని అదుపులో పెట్టేందుకూ ప్రత్యేక శ్రద్ధ ఏమైనా వహించారా?

ప్రధాని గూఢచారిత్వం ఏమైనా పొగుతోందేమో కనుగొనటానికి ప్రత్యేకశ్రద్ధ వహించటం కొనుగోంటే చర్య తీసుకొనటం సహజమే గౌరవ సభ్యుని చివరి వాక్యానికి ముఖ్యంగా ఇతర దేశాలపై భక్తి అంటే వారి భావమేమిటో నాకు తెలియదు

శ్రీ ద్వివేది ఇతర దేశాలపై భక్తిగల పార్టీలూ, వ్యక్తులూ వున్నారు వారి చర్యలను అదుపులో పెట్టారా అని అడుగుతున్నాను

ప్రధాని ఆయన ఎవరిని ఉద్దేశించి ఆ మాట అంటున్నారో నాకు ఇంకా తెలియలేదు

శ్రీ ద్వివేది భారత కమ్యూనిస్టుపార్టీని గురించి అడుగుతున్నాను

ప్రధాని: ప్రభుత్వం చాలామంది పైచర్య తీసున్నదనీ, వారు బహుశా కమ్యూనిస్టు పార్టీ సభ్యులు అయివుంటారనీ గౌరవసభ్యుడు తెలుసుకోవాలి కాని వారు ఆ పార్టీ సభ్యులు అయివుండవల్ల అదుపుచేయబడలేదు అట్లా అరెస్టు చేయాలని ప్రభుత్వం భావించలేదు ఎందుచేతనంటే చైనాదురాక్రమణను ఖండించి దానికి ప్రతిఘటించటంలో సహాయకారిగా వ్యవహరించిన కమ్యూనిస్టుపార్టీ సభ్యులు చాలామంది వున్నారు

శ్రీ హేమ్‌బరువా ప్రభుత్వం కొలంబో ప్రతిపాదనలపై గట్టిగా నిలబడుతుందని, ఎంతమాత్రం చోటివ్వదనీ హామీ ఇస్తారా?

ప్రధాని (కొంచెం కోపంతో): గౌరవ సభ్యుడు అన్నిరకాల హామీలు కోరుతారు మన వైఖరి ఫలానాదనీ దానిపై గట్టిగా నిలబడతామనీ తప్ప మరేహామీ నేను ఇవ్వను నేను రామాయణం వుచ్చుకొని ప్రమాణం చేయాలి అయన వుద్దేశమూ ?

(యశ్‌పాల్‌సింగ్ చైనా టిబెట్టులో ఏమా బలం ఏమైనా సమీకరించిందేమో ప్రభుత్వానికి ఏమైనా తెలిసిందా?

శ్రీ నెహ్రూ నేను ఏదో సమాధానం చెప్తూనే వుంటాను కాని అదంతా మీకు చెప్పలేను

సరిహద్దున చైనా సేనల సమీకరణ

భారత్ ఉత్తరదంతులు వ్యాపింప చేస్తోందని పెకింగ్ రేడియో ఆరోపణ

హాంగ్‌కాంగ్ మార్చి 23

చైనా భారత్ సరిహద్దు పొడవునా చైనా మళ్లీ సేనను సమీకరిస్తున్నదనీ, పోరాటం రేగి ప్రారంభం కావచ్చునని భారతదేశం ప్రచారం చేస్తున్నదనీ ఈ సాకుతో తమ సేనను ముందుకు కదిలించటమే ఆప్రభుత్వ ఉద్దేశమనీ పెకింగ్ రేడియో నిన్న ఆరోపించింది

చైనా తుంతాను భారీచేసిన ఆక్రమణ మెక్‌మహాన్‌రేఖకు దక్షిణ గల సరిహద్దు ప్రాంతాలలో వెంటనే గస్తీ ప్రారంభించవలసిందిగా భారత రక్షణశాఖ తన సేనకు ఉత్తరువు చేసినట్లు కూడా ఈ రేడియో ప్రకటించింది ఇందుకు ఆధారంగా విదేశ పత్రికా సంస్థల వార్త మరిది ఉదహరించింది.

భారతదేశంపై ఆరోపణ సందర్భంలో ఆ రేడియో ప్రకటించిన కృత్రిమాంశం ఇది చైనా భారత్ సరిహద్దు పొడవునా చైనా సేనలు సమీకరించబడుతున్నవనీ మనంతకాలంలోనే వర్షాకాలానికిముందే సరిహద్దు పోరాటం తిరిగి ప్రారంభమయే సావకాశం కలదనీ భారత ప్రభుత్వోద్యోగులూ పత్రికలూ వివరీతంగా ఎదంతు ఆ వ్యాపింపచేయటం ప్రారంభమైంది భారత సేనలను ముందుకు కదిలించేందుకు ఏదో ఒక సాకును వెతకటానికి వారు ప్రయత్నిస్తున్నట్లు ఇందువల్ల స్పష్టం అవుతోంది.'

జిల్లాపరిషత్తు, గుంటూరు

గుంటూరు జిల్లాపరిషత్తులోను మరియు పంచాయతీ సమితులలోను పనిచేయుటకు తగ్గ క్రింద వివరించిన ఉద్యోగములకు తేది 15-4-63 లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. తగిన వయస్సు విద్యార్హతలు గలవారే దరఖాస్తులు పెట్టవలయును అట్టివారిని గాని వారు తమ స్వంత ఇళ్ళలో జిల్లా సెలక్షను కమిటీ ఎదుట హాజరుకావలయును ఎన్నుకొనబడిన అభ్యర్థులు అవసరమయిన యెడల నిర్ణయింపబడిన శిక్షణ పొందవలసియుండును.

దరఖాస్తులు సాదా తెల్ల కాగితము (అరకాపు సైజు) మీద క్రింది ఎనిమిదులోపు సంపవలయును

ఉద్యోగములోనికి దరఖాస్తు

1 దరఖాస్తుదారుని పూర్తి పేరు
2 తండ్రి పేరు
3 ప్రస్తుతపు చిరునామా
4 శాశ్వత నివాసము
5 పుట్టిన స్థలము — పుట్టిన తేది
6 విద్యార్హతలు
(a) విద్యాసంస్థల పేర్లు వాటిలో చదివిన తరగతి వివరములు
7 కులములు తరగతులు — షెడ్యూల్డు కులముల షెడ్యూల్డు జాతుల వెనుకబడిన జాతులకు చెందియుండిన వారి వివరములు మాత్రమే

N B — ఇతర కులములవారు వారి కులములు తెలియపరచ నక్కరలేదు

8 గడచిన అయిదు సంవత్సరములలో అభ్యర్థి ఒక సంవత్సరముకంటే హెచ్చుగ నివసించిన ప్రదేశము - చిరునామా
9 ఇదివరకు ఏదైన ఉద్యోగము చేయుయుండిలయడల వాటి వివరములు
10 దరఖాస్తు దారుని సంతకము

దరఖాస్తులు గుంటూరు జిల్లాపరిషత్తు కార్యదర్శిగారికి పంపుచూ కవరు పై భాగమున 'పలానా ఉద్యోగము కొఱకు దరఖాస్తు' అని విశదముగా వ్రాయవలయును యోగ్యతా పత్రములు ఒక కాపీలుమాత్రమే అటెస్టు చేయించి పంపవలయును ఇంటర్వ్యూ కాలములో అసలు యోగ్యతాపత్రములు (ఒరిజినల్సు) చూపవలయును ఇంటర్వ్యూ తేదీల తరువాత తెలుపబడును అర్హతలు వయోపరిమితి ఇతర షరతులు విరుద్ధములు ప్రతి ఉద్యోగమునకు ఎదురుగా క్రింద వివరింపబడినవి.

గుంటూరు జిల్లాపరిషత్తు పండుటకు ప్రతి దరఖాస్తుదారు రు 5/-లు (ఐదు రూపాయలు) రుసుమును గుంటూరుజిల్లా లో ప్రభుత్వ ఖజానాలలో చెల్లించి సదరు చలానాను దరఖాస్తుతో జతపరిచి పంపవలయును ఇతర జిల్లాప్రజలు మనియార్డరుద్వారాగాని లేక ఇండియన్ పోస్టలు ఆర్డరు ద్వారాగాని రుసుము పంపవలయును

షెడ్యూలు కులములకు లేక షెడ్యూలు జాతులకు లేక వెనుకబడిన జాతులకు చెందిన అభ్యర్థులు పై పేజీ చెల్లింప నక్కరలేదు పై మూడు తెగలకు చెందినవారికి వయోపరిమితి అయిదు సంవత్సరములు పొడిగించబడును షెడ్యూలు కులములు షెడ్యూలు జాతుల వెనుకబడిన జాతులకు చెందినవారమని తెలుపుకొను అభ్యర్థులు ఇందుకు సంబంధించిన ఇండియన్ పోస్టు మ్యూనిటీ పర్చిసెట్టు, లేదా తహసీల్దారు వద్దనుండిగాని లేక డివ్యూటీ తహసీల్దారు వద్దనుండిగాని పొంది దరఖాస్తులతో జతపరచి పంపవలెను పై వ తెలిపిన విధముగా నుండని దరఖాస్తులు అంగీకరింపబడవు. ప్రభుత్వ కచేరీలలోగాని స్థానిక సంస్థలలోగాని పనిచేయు ఆఫీసు అధికారులద్వారా సకాలములో పంపుకొనవలయును.

దరఖాస్తులతోటాటు ప్రతి అభ్యర్థి తగ్గ క్రింద నమోదుచేయబడిన అటెస్టేషను ఫారమును' రెండు కాపీలు ఇంగ్లీషులో పూర్తిచేసి తేది 15-4-63 లోగా తగ్గ ఆఫీసుకు చేరునట్లు పంపుకొనవలయును అసంపూర్తి దరఖాస్తులు అవసరమైన వివరములు లేని దరఖాస్తులు అటెస్టు చేయబడని పర్చిసెట్టుగల దరఖాస్తులు, తహసీల్దారు వద్దనుంచిగాని, డివ్యూటీ తహసీల్దారు వద్దనుంచిగాని కమ్యూనిటీ పర్చిసెట్టు లేని దరఖాస్తులు సకాలములో అనగా 15-4-63 తేదిలో గాని లేక 15-4-63 తేదినాటి చేరని దరఖాస్తులు పూర్తిగా నిరాకరింపబడును పై నిబంధనలు ఎలాంటి సడలింపులు ఉండవు

షరా— (1) లోగడ అనగా 31-10-61 తేది లోపుగా పెట్టుకొన్న దరఖాస్తుదారులు మరల పై విధ ఉపహరించిన ఉద్యోగములకు దరఖాస్తులు పంపుకొన నక్కరలేదు.

(2) శాశ్వతరిజర్వుకు పనిచేయుచున్న అభ్యర్థులు తమ దరఖాస్తులు ప్రస్తుతము పనిచేయుచున్న అధికారులద్వారా నిర్ణీతకాలములో అనగా 15-4-63 తేదిలోగా గాని 15-4-63 తేదినగాని తగ్గ ఆఫీసుకు చేరునట్లుగ పంపుకొనవలెను.

ATTESTATION FORM

1 Name in full (in block capitals) with aliases if any please indicate if you have added or dropped at any state any part of your name or surname: SURNAME MAME
2 Present address if full i e, village, Thana and District or House Number Lane/street and road)
3 Home address in full (i e) village, thana and district or house number lane/street and road)
(b) If originally a resident of Pakistan the address in that Dominion and the date of Migration to Indian Union

Particulars of places where you have resided for more than one year during the preceding five years
From To Residential addresse ull (i e) Village Thana and rt or House number Lane/ reet & road)

5 (a) Father s name in full with aliases, if any: (a)
(b) Present postal address (if dead give last address) (b)
(c) Permanent home address (c)
(d) Profession (d)
(e) If in service give designation and official address
6 (i) Nationality of
a) Father (a)
b) Mather (b)
c) Husband (c)
d) Wife (d)
(ii) Place of birth of
a) Husband (a)
b) Wife (b)
7 (a) Fxact date of birth (a)
(b) Present age (b)
(c) Age at Matriculation (c)
8 Place of birth District and State in which it is situated
a) District and State to which you belong
9 a) State your religion
b) Are you a member of a scheduled caste/scheduled tribes? Answer yes or not and if the answer is 'Yes state the name thereof
10 Educational qualifications showing places of education with years in schools and college since 15th year of age

Name of school/college with full address	Date of entering	Date of leaving	Examinana tion passed

11 If you have at any time been employ ven details

Designation of post held or description of work	Period From	Period To	ull address of the office firm or institution

12 Have you ever been convicted by a Court for any offence? If the answer is yes the full particulars of the conviction and the sentences should be given
13 Name of two responsible persons of your locality or two references to whom you are know with their complete residential addresses 1 2

I certify that the foregoing information is correct and complete to the best of my knowledge and belief I am not aware of any circumstences which might impair my fitness for employment under Government

Signature of Candidate
Date
Place

(Certificate to be signed by a Gazetted Officer of Legislature or other authority prescribed by the appointment authority)

Certified th t I have known Sri/Srimathi ..... son/Daughter of Sri for the last years months and that to the best of my knowledge and belief the particulars furnished by him/her are correct

Signature
Designation or Status and address

Place Date	ఉద్యోగము పేరు	జీతం స్కేలు	వయోపరిమితి 1-7 62 తేదినాటికి	విద్యార్హతలు ఇతర అర్హతలు	రిజర్వుచేయబడిన ఉద్యోగముల ఖాళీల సంఖ్య
	లోయరు డివిజను గుమాస్తాలు	80-4-100-5-150	18 సంవత్సరాలు పూర్తి అయి 30 సంవత్సరాలు మించకుండా ఉండవలెను	SSLC తత్సమ పరీక్షలో ఉత్తీర్ణత (ఎలిజిబిలిటి)	55
	టైపిస్టులు (ఇంగ్లీషు)	-డిటో-	-డిటో-	SSLC తత్సమ పరీక్ష పాసు మరియు టైపురైటింగులో హయ్యర్ గ్రేడు (ఇంగ్లీషు) పరీక్ష పాసయి వుండవలెను	20
	సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు	-డిటో-	17 సంవత్సరాలు పూర్తి అయి 58 తేదీలు మించకుండా వుండవలెను	సెకండరీ గ్రేడు టెయిన్డు టీచర్సు సర్టిఫికెట్టు	150
	సీనియర్ బేసిక్ గ్రేడు ఉపాధ్యాయులు	-డిటో-	-డిటో-	సీనియర్ బేసిక్ టెయిన్డు సర్టిఫికెట్టు	2
	ఉర్దూ సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు	-డిటో-	-డిటో-	ఉర్దూ సెకండరీ గ్రేడు టెయిన్డు టీచర్సు సర్టిఫికెట్టు	2
	ఉర్దూ హయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయులు	65-2-95	-డిటో-	ఉర్దూ హయ్యర్ గ్రేడు టెయిన్డు టీచర్సు సర్టిఫికెట్టు	4
	హయ్యర్ గ్రేడు ఉపాధ్యాయులు	65-2-95	17 సంవత్సరాలు పూర్తి అయి 58 సంవత్సరాలు మించకుండా వుండవలెను	హయ్యర్ గ్రేడ్ టెయిన్డు టీచర్సు సర్టిఫికెట్టు (టి టి సి హయ్యరు సెకండరీ గ్రేడు)	50
	జూనియర్ బేసిక్ గ్రేడ్ ఉపాధ్యాయులు	-డిటో-	-డిటో-	జూనియర్ బేసిక్ గ్రేడు టెయిన్డు సర్టిఫికెట్టు	2
	మెట్రన్లు అసిస్టెంట్లు	70-2-90 -3-120	18 సంవత్సరాలు పూర్తి అయి 25 సంవత్సరాలు మించకుండా వుండవలెను	మిడ్‌వైఫరీ కోర్సు పరీక్షలో ఉత్తీర్ణత రిజిస్ట్రేషను సర్టిఫికెట్టు పొందియుండవలెను	15
	జీపు డ్రైవర్లు (కార్టు ఇన్‌స్ట్రక్టర్లు)	70-2-100	-డిటో-	డ్రైవర్ లైసెన్సు ఉండవలెను	8
	వీవింగ్	80-4-100 -5-150	18 సంవత్సరాలు పూర్తి అయి 55 సంవత్సరాలు మించకుండా వుండవలెను	మూడవఫారం లేక ఎనిమిదవతరగతి పరీక్ష పరీక్షలో ఉత్తీర్ణత మరియు వీవింగులో హయ్యర్ పర్చిసెట్టు టి టి సి	20
	ఉక్కు పరుగు	-డిటో-	-డిటో-	మూడవఫారం లేక ఎనిమిదవతరగతి పరీక్షలో ఉత్తీర్ణత మరియు ఉక్కుపరుగు హయ్యర్ పర్చిసెట్టు టి టి సి.	15
	అగ్రికల్చర్	80-4-100 -5-150	18 సంవత్సరాలు పూర్తి అయి 55 సంవత్సరాలు మించకుండా వుండవలెను	మూడవఫారం లేక ఎనిమిదవతరగతి పరీక్షలో ఉత్తీర్ణత మరియు అగ్రికల్చర్ హయ్యర్ పర్చిసెట్టు టి టి సి	18
	మ్యూజిక్	-డిటో-	-డిటో-	ఇండియన్ మ్యూజిక్‌లో సర్టిఫికెట్లు రికగ్నైజ్డ్ యూనివర్సిటీవారి గ్రేడు I డిప్లొమా ఇండియన్ మ్యూజిక్‌లో సర్టిఫికెట్లు మొదలు పెట్టికేట్ పరీక్షలలో ఉత్తీర్ణత, హయ్యర్ గ్రేడ్ టి టి సి. డైరెక్టర్ ఆఫ్ పబ్లికేట్ ఎడ్యుకేషన్ వారిచే జరుపబడిన పరీక్షలో హయ్యరుగాని లేక లోయరు	5
	డ్రైవింగ్ మేకింగ్ ఇన్‌స్ట్రక్టర్లు	-డిటో-	20 సంవత్సరాలు పూర్తి అయి 40 సంవత్సరాలు మించకుండా వుండవలెను	గ్రేడు II డైరెక్టర్ ఆఫ్ పబ్లికేట్ ఎడ్యుకేషన్ వారిచే జరుపబడిన పరీక్షలో హయ్యరుగాని లేక లోయరు గ్రేడు పరీక్షలో ఉత్తీర్ణత	4
	కుమ్మరి పని ఉపాధ్యాయులు	80-2-90 -3-120	30 సంవత్సరాలు పూర్తి అయి వుండవలెను	మూడవఫారం వ్యాసము పూర్తి అయి మరియు కుండ స్టీరింగ్ డిపార్టుమెంటు వారిచే జారీ చేయబడిన సర్టిఫికెట్టుగాని లేక గవర్నమెంటువారిచే రిజిస్టర్ చేయబడిన ఇతర ఇన్‌స్టిట్యూట్‌లో 11 మాసములు తక్కువ కాని కోర్సు పూర్తి చేసియుండవలెను	5
	కాంపౌండర్	80 4-100-5-135	18 సంవత్సరాలు పూర్తి అయి 30 సంవత్సరాలు మించకుండా వుండవలెను	SSLC లో గాని మెట్రిక్ పాసుకలిగి ఉత్తీర్ణత మరియు మూడవఫారం వ్యాసము పూర్తి అయి మెడికల్ కాంపౌండర్ కోర్సు (పెయింటింగులో డిప్లొమా టి ఎస్ సి లో కోర్సు గాని మెడికల్ సబ్జెక్టుగా కలిగి మరియు టి యిడి డిగ్రీ వుండవలెను	10
	పెన్ను B gd ఉపాధ్యాయులు	130-5-155-7½ -200-10 -250	18 సంవత్సరాలు పూర్తి అయి 55 సంవత్సరాలు మించకుండా వుండవలెను	మెట్రిక్యులేషన్ లేదా ఎస్ఎస్ఎల్సి లో గాని టి.డి. డిగ్రీ వుండవలెను	20
	టెక్స్టులు B Ed ఉపాధ్యాయులు	130-5-155-7½ -200-10 -250	-డిటో-	టి.ఎస్.ఎస్.ఎల్.సి లో గాని టి.డి. డిగ్రీ వుండవలెను	25
	సివిల్ సర్వీస్ టి యిడి, ఉపాధ్యాయులు	-డిటో-	-డిటో-	టి ఎస్ ఎస్ ఎల్ సి లేదా ఎఫ్ఎస్ఎల్సి లో గాని టి యిడి డిగ్రీ వుండవలెను	30
	గ్రేడు I తెలుగు పండితులు	-డిటో-	-డిటో-	(i) టి. ఎ లో తెలుగు మెయిన్ సబ్జెక్టుగా కలిగి మరియు టి ఇడి. డిగ్రీ లేక పండిత గ్రేడ్ (పెయింగ్ సర్టిఫికెట్టు (ii) SSLC లేక మెట్రిక్ పాసై, భాషాప్రవీణ పండిట్టు (పెయింగ్ లేక పండిత గ్రేడ్ (పెయింగ్ భాషాప్రవీణ లేక టి ఎ లో తెలుగు మెయిన్ సబ్జెక్టు	35
	గ్రేడు—II తెలుగు పండితులు	80 4-100-5-135	18 సంవత్సరాలు పూర్తి అయి 55 సంవత్సరాలు మించకుండా వుండవలెను		40
	హిందీ పండితులు	80-4-100-5-150	-డిటో-	ప్రభాకర్ డిప్లొమా లేక టి ఎ. లో హిందీ మెయిన్ సబ్జెక్టు	45
	పిటికల్ ఎడ్యుకేషన్ టీచర్లు (డ్రాయింగ్ ఉపాధ్యాయులు	-డిటో-	-డిటో-	SSLC పరీక్షలో ఉత్తీర్ణత మరియు లోయర్ లేక హయ్యర్ సర్టిఫికెట్టు ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పరిజ్ఞానముండవలెను	50
	ఇంటీరియర్ డెకరేషన్	180-7½ -210-10 -280-15 -400	-డిటో-	L, E E లేక L, M E డిప్లొమా మూడు సంవత్సరముల వ్యవధిగల కోర్సు పూర్తి చేసి ఎ క్లాసు పరీక్షలో వుండవలెను	2
	మెడికల్ ఆఫీసర్లు ఆయుర్వేదిక్-ఆయుర్వేదిక్ తిప్పుపుటీలో	180-7½ -210-10 -330	27 సంవత్సరాలు మరియు 30 సంవత్సరాలు స్త్రీలకు మించియుండరాదు	H P I M, L I M, L M P A L I M A class రిజిస్ట్రేషను పొంది వుండవలెను	5
	మేల్ నర్సింగ్ అర్డర్లీలు (పురుషులు)	50-1-59-2 -65	18 సంవత్సరాలు మరియు 25 సంవత్సరాలు మించియుండరాదు	1) 5-వ తరగతి పాసు 2) పెద్దమనుషులకు ఇండియన్ మెడిసిన్ డిప్లొమా లేదా కనీసం ఆయుర్వేదిక్ పరీక్షలో ఒక సంవత్సరపాఠ్యక్రమము పూర్తి చేసియుండుట మరియు కేంద్ర కౌన్సిల్ ఆఫ్ మెడికల్ సర్టిఫికెట్ వారిచే ఆప్రూవు చేయబడిన మెడికల్ పరీక్షలో గాని ఒకసంవత్సరము పనిచేసి యుండవలెను	10
	ఫీమేల్ నర్సింగ్ అర్డర్లీలు (స్త్రీలు)	-డిటో-	-డిటో-		25
	గ్రామ సేవకులు	80 4-100-5-150	18 సంవత్సరాలు పూర్తి అయి 35 సంవత్సరాలు మించకుండా వుండవలెను	SSLC పరీక్షలో ఉండవలెను లేదా మూడవ ఫారం వ్యాసాలు పరీక్షలో ప్రత్యేక నేర్పుతో 11 మాసములు తక్కువ కాని శిక్షణ పొందియుండవలెను	15
	Note	పైపేర్కొనబడిన గ్రామసేవకులు సదర్శపు ఉపాధ్యాయులు పెర్కొనుండిన గ్రేడింగ్ పొందవలెను.			

గుంటూరు
19-3-63

కార్యదర్శి

సుప్రీం కోర్టుకు వేసంగి సెలవులు

న్యూఢిల్లీ మార్చి 22 మే 13 మొదలు జూలై 21 దాకా సుప్రీం కోర్టుకు వేసంగి సెలవులు ఆ కాలంలో కోర్టు వ్యవహారాలను చూచేందుకు న్యాయమూర్తులు గణేశ్ బరగ్డ్కర్ హిదాయతుల్లాలు పని చేస్తారు

వేలం నోటీసు

దక్షిణ రైల్వే

పనికిరాని తుక్కుసామగ్రులైన 40/45 గ్యాలన్ల కెపాసిటీగల ఖాళీ తుక్కుబ్యారెల్స్ 5 గ్యాలన్ల డ్రమ్ములు, ఖాళీ దాదాపు పుడీలు టైర్‌ట్యూబ్లు పనికిరాని లారీలు, ఆక్సిడైజ్డ్ ఫెరోస్ బోరింగ్లు మరియు ఉర్వింగులు మానుతున్నవి తుక్కుడైనమోలు తుక్కు సామగ్రి ఇవ్వగలవు. మైసర్సు పద్మపాత్ & కో వల తంబిచెట్టి వీధి నెం 7 రోడ్ మద్రాసు-2 వారిచే తేది 1963 ఏప్రిల్ 4 గురువారము ఉ॥ 10 గంటలకు బహిరంగవేలం వేయబడును అవసరమైనచో ఈ వేలం తరువాతి దినములలో కూడ జరిపించబడును. ఈ వేలము భారతరాష్ట్రపతి తరపున కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ దక్షిణరైల్వే, పెరంబూరు మద్రాసు-23 వారి ఆజ్ఞానుసారం జరుగును వేలపు షరతులగురించి వేలంవేయువారిని సంప్రదించవలెను ఫోన్ 83748

విశాఖపట్టణం - సికింద్రాబాదు మధ్య నడిచే రైళ్ళు

RC 23775/ఎ -A8/20-3-63

ఈ క్రింది మార్గాలలో ప్రయాణ సౌకర్యాలు మరియు కాలపట్టికలు మరియు వివిధ కమర్షియల్ & ట్రాఫిక్ ఆఫీసుల నుండి పట్టికలు పంచి వారి ఆఫీసులందు 27 3-63 మధ్య 3 పరకు ఏ వేళన పెంతర అందుకొనుటకు వెంటనే ఉట్టుకు పంపాలు బడిన యెడల తక్షణమే వేరుపరచి సిద్ధముగ నుండవలెను. వయస్సు అర్హత పత్రాలతో గూడిన పెన్షనర్లు అనాథ ఉద్యోగులు దరఖాస్తులను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి టి. వేసవి సమయములు, తిరుపతి వారికి 5-4-63 వ తేదినగాని అంతకుముందుగాని పంపవలెను

టి. టి. వేసవి సమయములు తిరుపతి 19-3-63 || పి. అన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ఎస్ వి సంగీత్ పబ్లిక్ స్కూలింగ్ మరియు నాదస్వరం స్కూలు

టి టి లేవస్థానములు తిరుపతి

ఎస్ వి పబ్లిక్ స్కూలింగ్ పెంటర్, తిరుపతి జీతం స్కేలు రు 125-5-150 7½-180 మరియు షరతులకు లోబడిన కడుపులత్తెము, పాలు అలవెన్సులమీద శిల్పకళలో ఒక స్కిల్డ్ అసిస్టెంటు ఖాళీ ధరఖాస్తులు కోరబడుచున్నవి ఈ ఉద్యోగము ప్రభుత్వము శాశ్వతరిజర్వుగుండి ఆశ్రయాత పొడిగింపబడుట కవకాశ మున్నది

అర్హతలు శిల్పవిద్యమ పనులలోను మరియు శిల్ప కమ్మరిపని లోగూడిన పరిమాణములలోను అనుభవ ముండవలెను.

వయస్సు: 25-35 సంవత్సరాల మధ్య

పూర్వానుభవము: శిల్పకళాధామలో కనీసం 3 సంవత్సరముల అనుభవము

అభ్యర్థులు ఇంటర్వ్యూకై ఎగ్జిక్యూటివ్ ఆఫీసు వారిచే పిలువబడు సమయ స్థలములకు తమ సొంత ఖర్చులతో హాజరవలెను ఉద్యోగులకు ఎన్నుకొనబడిన యెడల తక్షణమే చేరుటకు సిద్ధముగ నుండవలెను. వయస్సు అర్హత పత్రాలతో గూడిన పెన్షనర్లు అనాథ ఉద్యోగులు దరఖాస్తులను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి టి. వేసవి సమయములు, తిరుపతి వారికి 5-4-63 వ తేదినగాని అంతకుముందుగాని పంపవలెను

టి. టి. వేసవి సమయములు తిరుపతి 19-3-63 || పి. అన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్ మార్చి 23

కొత్తగా వచ్చిన సరుకు, ఉస్మాన్ గంజ్ హైదరాబాదు

వరంగల్ సూపర్ ఫైన్		74/81
1	పప్పుబియ్యం	60/75
2	దొడ్డబియ్యం	49/51
3	తక్కువ బియ్యం	48 51
4	తెలుపు 19 బియ్యం	52/56
5	గొట్టిబియ్యం	
6	నెం 24 బియ్యం	64/67
7	ఎస్ కె బియ్యం	63 00
8	కుసుమ బియ్యం	59 60
9	కె 12 బియ్యం	62/63
10	ఫిట్ బోగాల బియ్యం	59/60
11	తెల్ల శోనాలు	42/45
12	దాసి శోనాలు	29/33
13	పట్ట శోనాలు	32/34 50
14	పసుపు	130/132
15	కందులు	51/57
16	ఎర్ర కందులు	45/50
17	పెసలు	40/45 75
18	మినుములు	60/66
19	లంగలు	
20	జొన్నలు	40 41
21	ఉలవలు	26/27
	వేరుశెనగ	55 58
		140/235
24	లంగసెంగలి	41/85
25	ఎర్రగడ్డ	15/20 50
26	దుంపలు	52/64
27	ఎర్ర గోధుమలు	
28	తెల్ల గోధుమలు	52/56
29	మినుములు	36/41
30	పుట్టలు	80/105
31	జారి పలుకు చిన్నవి	65/69
32	జారి పప్పు పెద్దది	90/92
33	ఆముదాలు	60/61 50
34	పత్తి గింజలు	32/36
35	మూకి	15 25
36	పెద్ద కందిపప్పు	70/73
37	చిన్న కందిపప్పు	62/64
38	పెసరపప్పు	85/89
39	పన పప్పు	64/66
40	పిర శనగ పప్పు	54/56
41	మినపప్పు	63/67
42	ఎర్ర పప్పు	40/43
43	ఫలదీయాలు	48/57
44	ఫలదీకరణం	60/62

వెండి మార్కెట్

హైదరాబాదు మార్చి 23 సముద్రాల రామలింగారి సంస్థలు వెండి బంగారాల వర్తకులు, పిడ్డిగా ఆర్డర్ అండ్ సన్ వారు తెలిపారు ఫోన్ నంబరు 43080

1	వెండి 1 కిలోగ్రాము	రు 240 00
	వెండి (పిల్లరధర) 10 గ్రా	రు 2 45
	బంగారు	
	పాత 100 కి గ్రాములు అపి	రు 120-00 లు 120-50
	గోల్డు కాయిన్ మార్కెట్	
	ప్రభుత్వ గుర్తింపుగల బిల్లులతో	
	(100 కిలోగ్రాములు) కనీ	రు 153 00
	అమ్మకం	
	(100 కిలోగ్రాం)	
	తులాలకొద్దీ	రు. 145 00
	వేరుశెనగ కాయలు	
	(మేలుకకల సంచి 80 కిలోగ్రాం)	
	బోల్డు	60—61
	సుపీరియర్	65—00
	కొబ్బరినూనె	
	(16 5 కిలోగ్రాం)	
	కొండి ఫుల్ టిన్	రు 50—00
	ఆరోన్	రు 47—00
	కాకి	రు 47—00

న్యూయార్క్ పత్తిమార్కెట్

న్యూయార్క్, మార్చి 22 వాయిదాధరలు నేడు ఇలా వున్నవి

ప్రారంభం	34 88
ముగింపు	34 87

మద్రాస్ మార్కెట్

శుక్రవారం, మార్చి 23

వెండి ధరలు

వెండి 1 కిలోగ్రాం	రు 240 00
వెండి (పిల్లరధర) 10 గ్రా	రు 2 45
బంగారు	
పాత 100 కి గ్రాములు అపి	రు 120-00 లు 120-50
గోల్డు కాయిన్ మార్కెట్	
(100 కిలోగ్రాములు) కనీ	రు 153 00
అమ్మకం	
(100 కిలోగ్రాం)	
తులాలకొద్దీ	రు. 145 00
వేరుశెనగ కాయలు	
(మేలుకకల సంచి 80 కిలోగ్రాం)	
బోల్డు	60—61
సుపీరియర్	65—00
కొబ్బరినూనె	
(16 5 కిలోగ్రాం)	
కొండి ఫుల్ టిన్	రు 50—00
ఆరోన్	రు 47—00
కాకి	రు 47—00

క్రీడాంశములు

ఢిల్లీ ఆటగాళ్లపై మిత్రాల విజయం

ఆంధ్ర టెన్నిస్‌లో కృష్ణన్

విజయనగరం మార్చి 22:- నేడిక్కడ పదేళ్ళ టెన్నిస్‌పోటీలలో విశ్వవిద్యాలయతాంపియన్లు ఎస్ ఎస్ మిశ్రా ఎస్, పి మిశ్రా (హైదరాబాదు)ల్యాంక్ అటగాళ్లు విజయధావన్ విన్వాలాలలోను (ఢిల్లీ) 6 3 4 6 6 2 గేములతో ఓడించారు నేడే జరిగిన సింగిల్స్ మ్యాచిలో ఆర్ కృష్ణన్ ఎస్ ఎస్ మిశ్రాపై 6 2 6 0 గేములతో గెలుపొందారు

ఈ టోర్నమెంటు క్వార్టర్ ఫైనలు మ్యాచ్ జరిగింది ఆదివారం ఏ జట్టు వారు శేష దంపత్రి పోటీలపట్ల ఆసక్తి చూపుతున్నది 27 వ తేదీ రాత్రి 8-40 గంటలకు రాష్ట్ర పెప్సీ పరిషత్కార్యదర్శి శ్రీ ఆదికి ఆక్టర్ పంపుపట్ల కనుల విర్పాటుచేసింది

నేడు జరిగిన మ్యాచీలో మిశ్రాలు వాటి పలితాలు

ఏ ఆర్ ఆనాథ్ బ్రహ్మాన్యం 3 పి శామ్ చంద్రరావు 6-2 6-4 ఆర్ కృష్ణన్ ; బిన్వారీలాల్ పరాసరి పెట్టు ఇంజార్ ఆరీ ; గోపాల్‌గుప్త 6-4 6-2 ; పి పి జగ్ లాల్ ఎస్ పి. మిశ్రా 6-1, 6-3 జి జుక్జీ పి ఆర్ జాన్ సుబ్రహ్మణ్యం 7-5, 6-3

డబుల్స్: బిన్వారీలాల్, పియు ధావన్ ; పి ఎల్ శాస్త్రారావు, జగన్‌నాథ్ (మైసూర్) 6 2 4 6 6-3 ; పి. ఆర్ జాన సుబ్రహ్మణ్యం, ప్రభాకర్ (మద్రాస్) పాలా రెడ్డి, రామచంద్రరావు (విశాఖపట్టణం) 6-1, 6-4

సంగ్రహ వార్తలు

మైసూర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ క్రీడోత్సవం మంగుళూరులో మార్చి 31 నుండి ఏప్రిల్ 3, 4, 5 తేదీలలో జరుగుతుంది

మద్రాసులోని సెంట్రల్ కైదు సి పి పిల్లపాండిన విజయ బాక్ మెడల్స్ మ్యూజిక్ కాంపిటిషన్ పోటీలలో తుదిదశాంపాడు కైవల్యలో సయ్యద్ జావాద్ (మరుగువిలాసత) టి ఎస్ మోహనాను (కెం టి కె ఎస్ సి) 4-0 పాయింట్లతో ఓడించారు. జావాద్‌కు మంచి భవిష్యత్తు తుదిదశి చెప్పవచ్చు

మైసూరు శాసనసభనుండి ప్రతిపక్షుల నిష్క్రమణ

బెంగుళూరు మార్చి 22: మైసూరు శాసనసభనుండి వేరు 11 మంది ప్రతిపక్ష సభ్యులు నిష్క్రమించారు వీరిలో ఎక్కువ మంది స్వతంత్ర సభ్యులు

ఆదివారమల్లా జరిగిన చర్చలో పాల్గొనేందుకు తమకు వీలు కల్పించకుండా ప్రభుత్వము 'మొండిగా వ్యవహరించి' అనంతరిస్తున్నందుకు నిరసనగా తాము సభనుండి నిష్క్రమిస్తున్నామని స్వతంత్ర సభ్యుడు శ్రీ కె కృష్ణ పై చెప్పారు.

పన్నుల్లేని మార్గము

మీ స్నేహితులు ఒకవేళ తండ్రివలనగాని, మరి వలనగాని బహుశా ధనము మీకు సంక్రమించునా ఉన్నట్లయిన ఆ దినము ఆకస్మాత్తుగా మీ దగ్గర ఉదిక్షిస్తుంటే, ఆ దినము ఘోరమైనదంతటను విధిలేదు వారందరిమీదికి ఆకస్మాత్తుగా వచ్చును కాబట్టి మీరు ఇరవై రోపు పిటిషన్లను తప్పించుకొని, మనస్సు కుదుటగా (యేసుక్రీస్తు) యిచ్చుట వలనకలుగు శక్తిగల వారుగనట్లు ఎల్లప్పుడును ప్రార్థనచేయుచు మెలకువగా ఉండుడని చెప్పెను.

బైబిలులోని 'లూకా' సువార్త 21 అధ్యాయము 34-36

పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెను'

యేసు ప్రభువు గూర్చి తెలుపుచూ వచ్చిన కరపత్రము

కార్యదర్శి,

బైబిలు సొసైటీ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు-3

కనబడుటలేదు

చి॥ పార్థసారథికి
నీవు వెంటనే యింటికి రావలెను చదువు పాడుచేసుకోవకుము
భోగరాజు కామేశ్వరరావు,
కారదా కాఫీ మిల్సు, ఏలూరు

ఉమా టాకీస్-శెట్లిస్ మద్రాసు 10 24-3-63 ఆదివారం ఉ॥ 10 గంటలకు ప్రభుత్వ రజత పతకము పొందిన
'నమ్మిన బంటు' (తెలుగు)
పి. వాగ్దేవరావు, పిచ్చిరి, గుమ్మడి, రేలంగి, గిరిజ, రంగారావు, సరోజ, హేమలత

వంశాలు

తేది 31-3-63 లోగా 12 వంశాలకంటే ఎక్కువ వంశాలను కొనువారికి యిచ్చే ప్రత్యేక సమ్మతమైన తగ్గింపు ధరలను పొందుటకు, అర్హులగుటకు ప్రయత్నించండి వివరాలకు : "ఫాన్ హౌస్", మద్రాసు-1

కుటికురా ఆయింట్‌మెంట్
చర్మరక్షణకు శతాబ్దానికి పైగా పేరుమోసింది.

మూడవది సంవత్సరాలు ! ఇంక కాలంగా ప్రసంసమంతటా కుటికురా ఆయింట్‌మెంట్ ఉపయోగంలో ఉందన్న మాట !
కుటికురా ఆయింట్‌మెంట్ మచ్చడు తెచ్చే క్రిములను నాశనంచేస్తుంది. మూడేరు కాయలూ మొటిమలూ, గజ్జి మొదలైన వాటిని రూపుమాపి అవి మళ్లీ రాకుండా చేస్తుంది. దీనిలోగల క్రిమిసంహార మూలకం, ఒరవుమ, దమట పొక్కులను పురుగుల కాట్లనూ వయంచేస్తాయి. కోతలూ కాల్పులను మాన్పుతాయి.

కుటికురా ఆయింట్‌మెంట్
కుటికురా టాల్కం పౌడరు తప్పక కొనండి — కుటుంబానికి అంతటికీ ఉపయోగపడే ఒకానొక విశేషమైన టాల్కం పౌడరు
NATIONAL CO

భారత్ రైల్వేల అభివృద్ధికి 675 లక్షల డాలర్ల అప్పు

ప్రపంచబ్యాంకిసంస్థప్రకటన:కార్యక్రమంవివరాలు

వాషింగ్టన్, మార్చి 23

భారత రైల్వేల అభివృద్ధికి సహాయంగా 6,75,00,000 డాలర్ల ఋణాన్ని అంతర్జాతీయ అభివృద్ధి సంఘం గత రాత్రి ప్రకటించింది ఇది ప్రపంచం బ్యాంకి అనుబంధ సంస్థ

ఈ సంవత్సరం అభివృద్ధి కార్యక్రమానికి అవసరమైన పరికరాలను సేకరిస్తే పాత్రగని భారత రైల్వేలు దిగుమతి చేసుకోడానికి ఈ ఋణం బాగా వినియోగపడగలదు.

రైలు ఇంజన్లు, వాగన్లు తయారీకి అవసరమైన సామాగ్రి కిరీదు చేసేందుకు, విద్యుచ్ఛక్తి రైళ్ళకు అవసరమైన విక్రయం చేసేందుకు ఈ మొత్తాన్ని ఉపయోగిస్తారు

ఇప్పటికంటె హెచ్చు బరువులను, హెచ్చు వేగంతో తీసుకొని వెళ్ళగల విధంగా రైల్వేలను అభివృద్ధి పరచడం 1961-66 కార్యక్రమం లక్ష్యమైవున్నది డీజిల్, ఎలక్ట్రిక్ ఇంజన్‌లు ఉపయోగించడంవల్ల రైళ్ళ రాకపోకలసంఖ్య హెచ్చగలదు 1600 మైళ్ళ రైలుమార్గం విద్యుచ్ఛక్తి రైలుమార్గం చెయ్యబోతున్నారు

దాదాపు 80 వేల వ్యాగనులు సమకూర్చబోతున్నారు వర్క్‌షాప్‌లు, వంతెనలు, సిగ్నలింగ్ కేంద్రాలు మున్నగునవి అభివృద్ధి పరచబడుతున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది

పబ్లిక్ అకౌంట్సు సంఘం

అధ్యక్షుడుగా నాగిరెడ్డి నియామకం

హైదరాబాదు, మార్చి 22 పభాపతి శ్రీ బి వి సుబ్బారెడ్డి వేడ ప్రతిమ ఉప నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిని పబ్లిక్ అకౌంట్సుసంఘం అధ్యక్షులుగా నియమించారు

శ్రీ నాగిరెడ్డి ప్రస్తుతం దేశరక్షణ నిబంధన క్రింద జైల్లో వున్నారు)

ఈ క్రిందివారు సభ్యులుగా వుంటారు శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, కొట్టం శ్రీరామమూర్తి, పి. మాధవరెడ్డి, పి మహేంద్రవాణ్, శ్రీమతి బి దుర్గాబాయి, శ్రీ పేట బాపయ్య, జి రంగరాజు, టి సిపిరావు, బి శ్రీనివాసరెడ్డి మహమ్మద్ ఇస్మాయిల్, పి గుప్పయ్య, టి నాగిరెడ్డి, కె ఎల్ నరసింహారావు, పి శ్రీకృష్ణ, ఎన్ వేమయ్య, జి లచ్చన్న, ఇ బలరామరెడ్డి, జివ్వామల్లారెడ్డి

అంచనాల సంఘం

శ్రీయుతులు వందేమాతరం రామచంద్రరావు, జి రాజారాం, జి సంజీవరెడ్డి, పి రాజనరసింహ, ఎస్ ఆర్ వి. పి కృష్ణం రాజాబహదూర్, యల్ లక్ష్మణదాస్, టి పి రాఘవులు, కమ్మిలి అప్పిరావు, గణపా రామస్వామిరెడ్డి, పి ఓ. సత్యనారాయణరావు, జి వెంగళరావు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు వెంకటనత్యనారాయణ, ఎ వెంకటేశ్వరరావు, ఎ పి వ ప్రవేలు వెట్టి, వై పి వీరభద్రగౌడు వానుదేవరెడ్డి, కె అప్పలనాయుడు, శ్రీ రాపులు అధ్యక్షులుగా వుంటారు

హక్కుల సంఘం

శ్రీయుతులు యం యం హకీం ఆర్ విసుపాదం, యన్ వెంకటరావు, కె నాగన్న, యల్ చిన్నపురెడ్డి యం, రాంవేరెడ్డి, నాగనాథరావులమ్మెవార్ టి బాలకృష్ణ, జి సూర్యనారాయణ, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, వి. కె. ఆదినారాయణరెడ్డి, కె మారారెడ్డి, జి పోరి, అయ్యపురెడ్డి, యన్ ఎతిరాజారావు, నాలిలా గోపాలకృష్ణయ్య, వానుదేవనాయక్ ఉపసభాపతి శ్రీ నాయక్ ఈ సంఘానికి అధ్యక్షులుగా వుంటారు

హౌస్ కమిటీ

అధ్యక్షులు శ్రీ కీర్తివేంద్రదేవ్, సభ్యులు శ్రీ రావు భావన్న (రామమూర్తి, శ్రీ డి వెంకయ్య, శ్రీ యన్ వెంకటరావు; శ్రీ కె. వి నారాయణరెడ్డి, శ్రీ పి డి నాయుడు, శ్రీమతి అరుట్ల కమలాదేవి

ఎ. ఐ. సి. సి. సమావేశం అజెండా నిర్ణయం

కార్యవర్గంతో సంజీవయ్య చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 22 : వచ్చేనెల 6, 7 తేదీలలో ఇక్కడ జరుగనున్న అ ఖా కాంగ్రెస్ సమావేశానికి అజెండా ఖాయంచేసే విషయమై కాంగ్రెసు కార్యవర్గ సభ్యులతో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి సంజీవయ్య నేడు చర్చలు సాగించారు శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీయుతులు మొరార్జీదేశాయి, లాల్ బహదూర్‌శాస్త్రి, జి యల్ నందా, పి సుబ్రహ్మణ్యం, సదిక్‌అలీ, జగజ్జీవనరావు మండలికి, ఈ చర్చలలో పాల్గొన్నారు

కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు అస్సాం, మైసూరు, ఒరిస్సా, కాశ్మీరు సభలకు జరిగే ఉపఎన్నికలకు అభ్యర్థులను ఎన్నిక చేసింది.

అమ్మకం పన్ను ఎగవేతకు బహు రాష్ట్రాలలో ప్రయత్నం

కలకత్తా, మద్రాసు మొదలైనచోట్ల వ్యాపారిసంస్థలపై పోలీసు దాడులు

కలకత్తా, మార్చి 22 : కోట్లకుకోట్లు అమ్మకం పన్ను ఎగవేసిన సందర్భాలను పురస్కరించుకొని వాటికి సంబంధించి వ్యవహార పత్రాలను పశపరచుకొనే నిమిత్తం నేటి అర్ధరాత్రి ఎన్‌ఫోర్సు మెంటు శాఖ తాలూకు పోలీసులు కలకత్తా, హౌరా, మద్రాసు బొంబాయి, ఇంకా దక్షిణ భారతంలోని ఇతర ప్రదేశాలలోని పెద్ద పెద్ద వ్యాపార సంస్థలపై దాడి చేశారు వ్యవహార పత్రాలను పట్టుకున్నారు.

అమ్మకంపన్ను ఎగవేతకు పెద్దఎత్తు దుర్వ్యాపారం సాగుతున్న లక్షణాలను పురస్కరించుకొని ఈ దాడులు జరిగాయి

ఈ దుర్వ్యాపారం కొంతకాలంగా సాగుతున్నదని, ఇప్పుడు దాడికి గురియైన వ్యాపార సంస్థలు ఈ విధంగా కొన్ని కోట్ల రూపాయల పన్నులు ఎగవేయగల్గాయని పోలీసులు పేర్కొంటున్నారు.

నూలు నాణ్యం నిర్ణయానికి కొత్తపద్ధతి

న్యూఢిల్లీ, మార్చి 21 ప్రతి నూలు నాణ్యం ఎంచేందుకు ఏప్రిల్ 1-వ తేదీనుంచి కొత్తపద్ధతి అమలులోకి వస్తుంది

ఇంతవరకూ 40-వ నెంబరు, 80-వ నెంబరు అనే రెక్కు ఇంగ్లీషు పద్ధతిలో వుంది ఇకమీదట ప్రవేశపెట్టిన పద్ధతి వస్తుంది దీనిలో నూలు పట్టులదినిబట్టి నాణ్యం ఎంచుతారు అర కిలోగ్రాము నూలులో ఎన్నిచిలవలు వుంటాయనేది ప్రమాణంగా వుంటుంది. ఒక్కొక్క చిలవ పొడుగు 1000 మీటర్లు ఈ రెక్కవ, ఇప్పటి 100-వ నెంబరు పట్టు కొత్త రెక్కలో 85-వ నెంబరుదే అవుతుంది

అక్టోబరు 1-నుంచీ నూలు చిలవలోనే తయారవుతుంది ఆ చిలవలు 25 కిలోగ్రాములు కట్టలుగా వుంటాయి.

పంచాయతీ సమితి ఆఫీసు, ఆకీడు (పశ్చిమ జిల్లా)

చిటో పెండరువోటీసు 30/59/12-8 6

ఈ దిగువ సుదపారించిన పనికి సీలు వేసి పెండర్లు 4-4-1963 తేది సా॥ 4 గంటలవరకు ఆకీడు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ వారిచేత తీసుకొనబడును పనరు పెండరు అదేరోజున సా॥ 4-15 గం॥కు తెరువబడును

పెండరు చేయదలచిన వారలకు పెండర్ షెడ్యూలు 28-3-63 నుండి 30-3-63 తేదీ వరకు ఆఫీసు పనిచేయు కాలమున పని పెండరుగా 4 వ కాలములో సమోదుచేసిన ఖరీదు "ఆకీడు పంచాయతి సమితి పెండ్సు"కు జమ కట్టిన ట్రెజరీ చలానాతో సహా దరఖాస్తు పెట్టినవారలకు యివ్వబడును ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు ఈ కంట్రాక్టు పద్ధతి లంప్‌సమ్ పద్ధతి అయి వున్నది.

ఏ విధమైన కారణము తెలియజేయకుండగనే ఏ పెండరు గాని, అన్ని పెండర్లుగాని రద్దు చేయు అధికారము బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారికి కలదు.

పెండరుదార్లు తమ రేట్లు వయాన్నైన రెక్కలలోను అంకెలలోనూ, అక్షరములలోను కూడా వ్రాయవలెను

పని పేరు : ఆకీడు పంచాయతి సమితి ఆఫీసు భవన నిర్మాణము.

కంట్రాక్టు పద్ధతి : షెడ్యూలు

పెండరు షెడ్యూలు ఖరీదు: రు 15-10

ప్రథమ ధరావతు సొమ్ము: రు 1,500/-

పని పూర్తి చేయు కాలము : 9 నెలలు

మానములు

(సం) ఎ. ఆర్ కె సూర్యనారాయణ,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు,
పంచాయతి సమితి, ఆకీడు

కావలెను

వెంకు 125 రూ॥ నుండి 220 రూ॥ జీతములు గల టైపిస్టు అవసరేటర్లుగను, టైప్రిగ్రఫీమ్యాన్లు, షార్టిలెన్ అవసరేటర్లుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంటు స్టేషనుమాస్టర్లుగను, PUC S S L C, H S C, and Matric Pass or fail (boys & girls) క్షణ పొందుటకు కావలెను 50 N P, ఎం ఓ. పంపిన ప్రిస్క్రిప్షన్ పంపబడును Principal, B T & T T. COLLEGE, 6/17 line, Brodipet, Guntur-2

కుటుంబ నియంత్రణ
ప్లానిటాబ్ తో
మిక్కిలి సులభము !
PLANITAB
OVULES
HIND CHEMICALS LTD., KANPUR
Consult Doctor or F P Clinic

వైద్యము

నత్తియుందా? డా నూరల్‌కర్ "అంటిస్టామర్‌పెట్" వాడి చక్కగా మాట్లాడండి అనేకులు లాభపడ్డారు. Ramakant Bros, 480 Shanwarpeth, Poona-2 ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను

ఆంధ్రదేశపు అద్భుత జ్యోతిష్కులు!

ప్రసిద్ధ రవాన్య కేరళ వాస్తు, జ్యోతిస్సాముద్రిక శాస్త్రజ్ఞులు, ప్రొఫెసర్ "పేరూరు శర్మ" గార్డి లూ నెలాఖరు వర్కు విజయవాడ, గాంధీ నగర్‌లో "శాంతి కేంద్రం" నందు సంప్రతించవచ్చును

పుస్తకములు

తెలుగు, హిందీ స్వయంశిక్ష, ఇతరుల సహాయం లేకనే హిందీ చదువుమ, వ్రాయుమ, మాట్లాడుమ, అతి సులభంగా నేర్చుకొనవచ్చు. వెల రూ 4-50 పోస్టు ఖర్చులు 0-85 జగన్నాథ్ & కో, పి బి 1859, మద్రాస్-1

ప్రకటన

దక్షిణ కమాండు ప్రాంతమందు నివసించు మాజీ సైనికులు, ఎ ఎస్ సి (పూర్వపు, ఆర్ ఐ ఎన్ సి)లో పనిచేయు వారిపిల్లలకు కమాండంట్ ఎ ఎస్ సి సెంటర్ (దక్షిణము) బెంగుళూరు-7 వారిచేత స్కాలర్‌షిప్పులు ఇవ్వబడును. ఇతర వివరములను కమాండంట్ ఎ ఎస్ సి సెంటర్ (దక్షిణము) వారిద్దనుండి పొందవచ్చును దరఖాస్తు ఫారము ఖరీదు కాపీ 1 టికి రు. 0 25 పనై పూర్తిచేసిన దరఖాస్తు ఫారములు అందుకొనబడు చివరి తేది 30-6-63

కమాండెంట్
ఎ ఎస్ సి సెంటర్(దక్షిణము) బెంగుళూరు-7

శ్రీరంగనాథ యాత్రా స్పెషల్
29-4-63 నెల్లూరినుండి బయలుదేరును, 75 రోజులు సంపూర్ణ ఉత్తరదేశయాత్ర ఐదరి, కాశ్మీరు, పంచద్వారకలు, సిమ్లాతోసహా (జనతాక్యారేజి)
3 వ తరగతి టిక్కెట్టు బస్సు చార్జీలు, భోజనముతో సహా రూ 490/-
50 రోజులు సంపూర్ణ ఉత్తరదేశయాత్ర ఐదరి-కాశ్మీరు-జయపూర్ అజ్మీరుతో సహా (టూరిస్టు క్యారేజి)
3 వ తరగతి టిక్కెట్టు బస్సు చార్జీలు, మీటర్‌గేజి చార్జీలు, భోజనం, కాఫీ, పంచారాములతో సహా రూ 475/-
50 రూపాయలు పంపిన సీటు, రిజర్వు చేయబడును వివరములకు:
అర్గనైజరు కె కన్నయ్య, 21/352, దాడివారివీధి, నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - సాంకేతిక విద్యాశాఖ

నోటిఫికేషను

ఎం టి డ్రైవర్లు, రేడియో మెకానిక్సు వైర్‌లెస్ అవరేటర్లుగా, దేశరక్షణ సర్వీసులకు త్వరితగతిని శిక్షణయిచ్చే కార్యక్రమమునకు చెందిన ప్రణాళిక క్రింద రిక్రూట్‌మెంటు

పైన తెలిపిన అన్ని కోర్సులయొక్క స్వల్పవ్యవధి శిక్షణలకు అభ్యర్థుల పెలెక్షను యీ క్రింది షెడ్యూలులో తెలిపిన సంస్థలందు మరియు తేదీలలో జరుపబడును.

ఇంటర్వ్యూ తేది	స్థలము
25 మార్చి 1963	విశాఖపట్నం, అనంతపూరు ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజి ఆఫీసులు.
29 మార్చి 1963	వాగార్జునసాగర్ డామ్, విజయపూరి వార్తు, ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజి ఆఫీసులు
నేటినుండి ప్రతి దినము 30 మార్చి 1963 వరకు	రీజనల్ ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజి, హైదరాబాద్

2. తగిన అర్హతలు గల అభ్యర్థులు, యీ చక్కని అవకాశమును ఉపయోగించుకొనుటకై పైన తెలిపిన తేదీలలో, స్థలములలో, రిక్రూటింగ్ ఆఫీసరుయెదుట యిన్నికి కొఱకై హాజరుకావలెను వారు ముందుగా దరఖాస్తులను పంపియుండ నవసరములేదు మరియు వారు తమపేర్లు ముందుగా ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజీలో రిజిస్టరు చేయించియుండనవసరంలేదు. ఈ డిపార్టుమెంటుకు చెందిన ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూటుల ప్రిన్సిపాల్స్‌కు దరఖాస్తులు చేసియున్న అభ్యర్థులుకూడా ఇంటర్వ్యూకు హాజరుకావచ్చును వారికి వేరుగా ఇంటర్వ్యూ కార్డులురావు. ప్రయాణము నకు బత్తెపు ఖర్చులు యివ్వబడవు ఇంటర్వ్యూకు హాజరగునప్పుడు అభ్యర్థులు తమ అర్హతలు, పుట్టినతేదీ కొన్నిరాలను గురించిన సర్టిఫికేట్లు ఒరిజినల్‌లో హాజరుపర్చవలెను

కావలసిన అర్హతలు

1 ఎం టి డ్రైవర్లు స్థానికభాషలు చదువుటకు వ్రాయుటకు తెలిసియుండవలెను వయస్సు 18—25 యేండ్లు

తేలికబండ్ల డ్రైవింగ్ లైసెన్సు పొందియున్న అభ్యర్థులకు వయస్సు 28 యేండ్ల వరకు పెంచేవీలయును ఆలోచించబడును. ఇదివరకే డ్రైవింగునందు అనుభవముకలిగి, లేక తేలిక డ్యూటీ మోటార్లు డ్రైవింగ్ లైసెన్సు కలిగివున్నవారికి ప్రత్యేకత చూపబడును

శరీరక పరిమాణములుబట్టు 5'-4" ఛాతి 31"-33" బరువు 115 పౌండులు

2 రేడియో మెకానిక్సు అండ్ వైర్‌లెస్ అవరేటర్లు మెట్రిక్యులేషన్ పాసు లేక దానికి సమానపరీక్షయందు ఉత్తీర్ణులు.

వయస్సు : 18 నుండి 25 యేండ్లు

శారీరక పరిమాణములు ఎత్తు 5'-4", ఛాతి 31"-33" బరువు 115 పౌండ్లు

ఇతర వివరములు తగిన శారీరక దారుఢ్యముకలిగి, శిక్షణకు అర్హులనిపించి చేర్చుకొనబడినారికి నెలకు రు 25/- స్టయిపెండు యివ్వబడును ఉచిత హాస్టల్‌వసతి యేర్పాటు చేయబడును భోజనవసతిమాత్రము అభ్యర్థులు తామే చేసికొనవలెను. శిక్షణ పూర్తిఅయిన తరువాత, అభ్యర్థులు తాము దేశరక్షణ దళములో చేరదలచి పూర్వీకత్తు వ్రాసియివ్వవలెను ఇతర వివరములకు ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజ ఆఫీసర్లు లేక ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూషనుల ప్రిన్సిపాల్స్‌కు వ్రాసి తెలిసికొనవచ్చును

డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్

బియ్యం సేకరణ ధరలు బహు తక్కువ

పార్లమెంటుసభ్యుల ఫిర్యాదు: సహకారసేద్యానికి రు 6 కోట్లు

న్యూఢిల్లీ, మార్చి 22 :

ప్రణాళిక విషయాలకు సంబంధించిన పార్లమెంటు సంప్రదింపుల సంఘం నేడిక్కడ సమావేశమైనప్పుడు వ్యవసాయోత్పత్తిని గురించి చర్చ జరిగింది. ఉత్పత్తిరేటుపట్ల సభ్యులు సంతృప్తి ప్రకటించారు.

బియ్యం కరణ సేధరలు మరీ తక్కువగా ఉన్నాయని కొందరు సభ్యులు విమర్శించారు.

ప్రణాళికాసంఘం సభ్యుడు శ్రీ శ్రీ మన్నారాయణ్ మాట్లాడుతూ వ్యవసాయోత్పత్తిని పెంపొందించటంలో సహకార వ్యవసాయానికి సంబంధించిన ప్రయోగాత్మక పథకాలకు ప్రత్యేకంగా రు 6 కోట్లు కేటాయించబడ్డట్లు తెలిపారు

ఇతర వ్యవసాయ కార్యక్రమాల విషయంలో ప్రయోగాత్మక (పైలట్) ప్రాజెక్టులకు, తదితరమైనవాటికి (వాన్ పైలట్ ప్రాజెక్టులు) మధ్యగల అంతరల తొలగించబడ్డదనీ, దేశంయొక్క అర్థికాభివృద్ధికి ప్రధానమైన అధికోత్పత్తి కార్యక్రమాలకు ధనాభావం అడ్డురాదని హామీయిచ్చి ఉన్నామనీ అయన చెప్పారు

గతరెండు సంవత్సరాలలోను వ్యవసాయ కార్యక్రమాల నిర్వహణ తీరుమగురించి వివరంగా చర్చజరగాలన్న కొందరు సభ్యుల అభ్యర్థనపై పార్లమెంటు సంప్రదింపులసంఘ సమావేశం నేడు ప్రత్యేకంగా నిర్వహించింది.

రాష్ట్రాల్లో భూసంస్కరణల బిల్లులను అమలు జరుపకపోవటం, వ్యవసాయ ఉత్పత్తి అధికం కావటానికి ప్రతిబంధకం అయిందని చాలామంది సభ్యులు వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది బియ్యాన్ని పాలిష్ చేయటంవల్ల, వాడకం హెచ్చగలదు కాబట్టి పాలిష్‌చేయటాన్ని నిషేధించాలని ఒక సభ్యుడు సూచించారు పైగా బియ్యానికి తెల్లగా పాలిష్ పట్టటంవల్ల పోషకశక్తి తగ్గుతుందన్నారు

కేంద్రప్రభుత్వం బియ్యానికి నిర్ణయించిన ప్రొక్యూర్‌మెంట్ ధరలు పొత్తిగాగిట్టుబాటు లేవని యింకొకసభ్యుడు ఫిర్యాదుచేశారు

రైతుల సంతుష్టి: కేంద్రమంత్రి ఉద్బోధ

